

కేక్ కట్ చేస్తే తప్పేంటి?

తన అభిమానులు కేక్ కట్ చేస్తే తప్పేంటి.. అని వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి ప్రశ్నించారు. - 8లో



ఎన్‌సీడీ సెల్ ఏర్పాటు..

ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సీడీ సెల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ సిబ్బందిని ఆదేశించారు. - 8లో



పొలాల్లోకి దూసుకెళ్లిన..

బంగారుపాళెం మండలం, ఊటువంక గ్రామ సమీపంలో ఓ ప్రయివేటు స్కూల్ బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. - 8లో

న్యూస్‌రీల్

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో సుధారాణి

చిత్తూరు కార్పొరేషన్: జెడ్పీ 1–7 స్థాయి సంఘాల సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జెడ్పీ సమావేశ మందిరంలో సమావేశం ప్రారంభమవుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు, ఉమ్మడి జిల్లా అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

చిత్తూరు కలెక్టరేట్ : పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుధారాణి అన్నారు. ఆమె శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంజయ్‌గాంధీ నగర్‌లో ఉన్న ఏపీఎస్ డబ్ల్యూఆర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలన్నారు. విద్యార్థులకు పెట్టే భోజనం నాణ్యంగా ఉండాలన్నారు. ఆహార పదార్థాలను తాజాగా ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థులకు డెంగ్యూ వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే కార్యక్రమం తప్పక నిర్వహించాలన్నారు. డీఎంవో వేణుగోపాల్, డీపీఎం ప్రవీణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



అడిషనల్ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న వినాయకం

చిత్తూరు కలెక్టరేట్ : డీఈవో పూల్‌లో ఉన్న భాషాపండితుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డిని కోరినట్లు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు వినాయకం తెలిపారు. ఈ మేరకు ఆ సంఘ నాయకులు శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీఈవో పూల్‌లో ఉన్న భాషా పండితులను క్లస్టర్ పోస్టుల్లో నియమించారన్నారు. అయితే వారిని మండలాల్లో రోజుకొక స్కూలుకు తిప్పుతూ ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. డీఎస్సీ పోస్టులు భర్తీ చేసే ముందే వారికి పూర్వపు స్థానంలోని దగ్గర ప్రాంతాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని సూచించారు. ఆ సంఘ నాయకులు సురేష్, రంగయ్య, వరదయ్య పాల్గొన్నారు.

నేడు జెడ్పీ స్థాయి సంఘాల సమావేశం

చిత్తూరు కార్పొరేషన్: జెడ్పీ 1–7 స్థాయి సంఘాల సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జెడ్పీ సమావేశ మందిరంలో సమావేశం ప్రారంభమవుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు, ఉమ్మడి జిల్లా అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.



వ్యవసాయం ఏదీ?

'ఆడ బిడ్డ నిధి కింద 18–59 సంవత్సరాల మహిళలందరికీ ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం .. నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు భృతినిస్తాం.. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకు రూ.20 వేలు అందజేస్తాం.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం...' కూటమి ప్రభుత్వం చెప్పిన మాటలు గుర్తుచేసుకుంటే అబ్బో మనల్ని ఎక్కడికో తీసుకెళ్తున్నట్టు అనిపిస్తుంది. మనకోసం ఎన్ని అమలు చేస్తురోనని ఊహాలోకంలో హోలలాడేలా చేస్తుంది. కానీ ఇప్పుడు ఇవన్నీ ఒట్టిమాటలేనని తేలిపోయింది. ఏరుదాటాక తెప్పతగలేసినట్టు ఎన్నికల వరకే ఈ హామీలని స్పష్టమవుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయకుండా చేతులెత్తేయడం విమర్శలకు తావిస్తోంది. సీజన్ల మీద సీజన్లు వస్తున్నా కనీసం పిడికెడు మెతుకులు పెట్టే అన్నదాతకిచ్చిన హామీనీ అమలు చేయకపోవడంపై నిస్పృహాయత వ్యక్తమవుతోంది. అన్నదాత సుఖీభవపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

అన్నదాత సుఖీభవ నిధులు ఎప్పుడో?

- అందని పెట్టుబడి సాయం
- అవస్థల్లో రైతులు
- మాయమాటలతో కాలయాపన చేస్తున్న కూటమి నేతలు
- జగనన్న చేసిన మంచిని గుర్తుచేసుకుంటున్న రైతులు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): నమ్మించి నట్టేట ముంచడంలో తనకు మించిన వారు లేరని మరోసారి సీఎం చంద్రబాబు చాటిచెప్పారు. అన్నదాతలకు అండగా నిలుస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటే మరిచిపోవడం విమర్శలకు తావిస్తోంది. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూశారు. కానీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బయట ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి మరీ పెట్టుబడులు పెట్టారు. వచ్చిన ఫలితాన్ని విక్రయించి బాకీలు తీర్చారు. ప్రస్తుతం రెండో ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలై నెల రోజులు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పెట్టుబడి సాయం అందించలేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్ర ప్రభుత్వం వాటా రూ.2 వేలు చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసేంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన నగదుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీనిపై చంద్రబాబు సర్కార్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటనా విడుదల కాలేదు. మేలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని ప్రకటించి రెండు నెలలు కావస్తున్నా ఇంకా పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయ లేదు.

పెట్టుబడి నిధి కోసం ఎదురు చూపులు

జిల్లాలో 2 లక్షల ఎకరాల్లో సాగు చేస్తుండగా .. మామిడితో పాటు వరి, వేరుశనగ, వివిధ రకాల కూరగాయలు, పండ్ల తోటలు, టమాట వంటివి సైతం వేసుకున్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలకు, దుక్కులు చేయించుకొనేందుకు పెట్టుబడి సాయం ఎంతో అవసరం. ఎకరాకు రూ.11 వేలు పైనే పెట్టుబడి అవసరం. కానీ ప్రభుత్వం నుంచి చిల్లిగవ్వ కూడా అందకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

రూ.350 కోట్ల మేర ఎగనామం

తాను అధికారంలోకి వస్తే ఏటా ఒక్కో రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే గత ఏడాది ఒక్క రూపాయీ విడుదల చేయలేదు. గత ఏడాది జిల్లాలో రైతులకు రూ.350 కోట్ల మేర ప్రభుత్వం ఎగనామం పెట్టింది. ప్రస్తుతం ఖరీఫ్ ప్రారంభమైనా సహాయం మాత్రం అంద లేదు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతే రాజు

ఖరీఫ్ సీజన్లో గత ప్రభుత్వం సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఇచ్చే రూ.6 వేలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.7,500 కలిపి మొత్తం రూ. 13,500 చొప్పున ఒక్కో రైతు ఖాతాలో జమచేసింది. ఇలా ఐదేళ్లపాటు నిరాటంకంగా నిధులు విడుదల చేసింది. చేస్తూ వచ్చింది. ఇలా జిల్లాలో రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు ఒక్క రైతు భరోసాతోనే రూ.800 కోట్లకుపైగా లబ్ధిచేకూర్చింది. సంక్షేమ క్యాలెండర్లో చెప్పిన విధంగా రైతులకు క్రమం తప్పకుండా రైతు భరోసా నిధులు జమచేసింది.

జిల్లా సమాచారం

నియోజకవర్గం	అన్నదాత సుఖీభవకు అర్హులు
చిత్తూరు	11,264
పూతలపట్టు	33,782
పలమనేరు	38,191
కుప్పం	36,335
పుంగనూరు	37,064
నగరి	12,415
గంగాధరనెల్లూరు	35,912

అన్నదాతకు సాయం చేయాలి



ఇప్పుడున్న పరిస్థితులు రైతులకు ఏమాత్రం అనుకూలంగా లేవు. కనీసం పంట కూడా పెట్టుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. పండే పంటకు గిట్టుబాటు ధర ఉండడం లేదు. ఏం పండించినా పెట్టిన పెట్టుబడి కూడా చేతికొచ్చేటట్లు లేదు. అప్పులు చేసి పంట పండిస్తున్నాం. ఇలాంటి తరుణంలో ప్రభుత్వ సాయం అవసరం. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయకుండా రైతులను అన్ని విధాలా మోసం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల రైతు భరోసా నిధులు జమచేశారు.

–పద్మనాభశెట్టి, సురేంద్రనగరం, కార్వేటినగరం

చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకానికి రూ.20 వేలు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇవ్వాలి. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తోంది. గత ఏడాది ఇవ్వాల్సిన సహాయాన్ని ప్రభుత్వం ఎగ్గొట్టింది. ఇకనైనా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. అన్నదాత సుఖీభవ సాయం ఇవ్వాలి. రుణాలు అందక వ్యాపారుల వద్ద వడ్డీలకు అప్పులు చేస్తున్నాం. రైతులను బతికించాలి.

–ప్రకాష్, యాదమరి

హామీల పేరుతో నయవంచన!

సీఎం, డిప్యూటీ సీఎంలపై 420 కేసు పెట్టాలి

- ఏడాదిలో రూ.1.8 లక్షల కోట్లు అప్పు
- ఇదేనా మంచి ప్రభుత్వం
- మాజీ మంత్రి ఆర్కే రోజా ధ్వజం



రీకాలింగ్ చంద్రబాబు క్యూఆర్ కోడ్ చూపుతున్న మాజీ మంత్రి ఆర్కే రోజా

నింద్ర : 'జగనన్న ఇచ్చిన ప్రతి పథకాన్నీ అమలు చేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్‌ను కూడా జూన్ నుంచే అమలులోకి తీసుకొస్తామని జబ్బలు చరిచారు. ఏడాది గడిచినా ఆ మాటే అనుకోవడం లేదు. మేనిఫెస్టోను డస్ట్ బిన్‌లో వేశారు. రాష్ట్ర ప్రజలను చీటింగ్ చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పై 420 కేసు ఎందుకు నమోదుచేయకూడదు' అని మాజీ మంత్రి ఆర్కేరోజా ప్రశ్నించారు. నింద్ర మండలం, మిట్టకండ్రిగ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు మేనిఫెస్టోను సవివరంగా తెలుసుకోవచ్చని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ హామీ నెరవేర్చక అన్ని హామీలు నెరవేర్చేశాం అని చెప్పుకునే ధీరుడు చంద్రబాబు అన్నారు. హామీలు నెరవేర్చలేదని ఎవరైనా చెబితే వారికి నాలిక మందం అంటున్నారన్నారు. హామీలు నెరవేరుస్తాం అంటూ మేనిఫెస్టోలో సంతకాలు చేసి అధికారంలోకి వచ్చిన సీఎం, డిప్యూటీ సీఎం ఏరుదాటాక తెప్ప తగులబెట్టినట్లు మేనిఫెస్టోను తగలబెట్టేశారన్నారు. సంతకం పెట్టి మోసం చేసిన వీరిని చీటర్లు అని ఎందుకు అనకూడదన్నారు?. 2.07 లక్షల మందికి 13 నెలలుగా ఆడబిడ్డ నిధి కింద రూ.35 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇది ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలని అడ్డదిడ్డంగా మంత్రి అచ్చెన్నాయుడు అంటున్నారన్నారు.

అప్పు చేయడంలో బాబు ఫస్ట్

ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఏడాదిలోనే రూ.1.8 లక్షల కోట్లు అప్పుచేసి చెత్తరికార్డును చంద్రబాబు మూటగట్టుకున్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. నాడేమో అప్పులతో రాష్ట్రం శ్రీలంక అయిపోతుందన్న పెద్దమనిషి నేడు ఎందుకు ఇంత అప్పుచేశారని నిలదీశారు. జగన్న తెచ్చిన మెడికల్ కళాశాలలు పూర్తిచేయలేదని, అభివృద్ధి పనులు చేపట్టడం లేదని అప్పులు మాత్రం లక్ష కోట్లు దాటిపోయాయని ఎద్దేవా చేశారు. ప్రతి అంశాన్నీ ప్రజలు గమనిస్తున్నారని, తప్పక బుద్ధిచెబుతారన్నారు.

నేడు కేంద్ర సాధికార కమిటీ సభ్యుల రాక

చిత్తూరు కలెక్టరేట్ : కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్ శనివారం జిల్లాకు విచ్చేయనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన శనివారం మధ్యాహ్నం 1 గంటకు చిత్తూరుకు విచ్చేస్తారన్నారు. జిల్లాలోని బెంగళూరు–చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే ఫేస్ 2 నిర్మాణంలో తలెత్తిన సమస్యలపై అధికారులతో చర్చిస్తారని చెప్పారు. ఆ హైవే ప్రతిపాదనలో కౌండిన్య వన్యప్రాణుల అభయారణ్యం అటవీయేతర విస్తరణ అంశాలను చర్చిస్తారని చెప్పారు. శనివారం రాత్రి చిత్తూరులో బస చేసి ఆదివారం ఉదయం తిరుపతి జిల్లాకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ వెల్లడించారు.

18వ వర్ధంతి



కీ॥ శే॥ తంబూర బాలకృష్ణయ్య B.A.B.L., Ex M.P., Tirupati.

16.12.1926 – 26.07.2007

నిబద్ధత, నిరాడంబరం
ఎందరికో ఆపన్న హస్తం
మీ మాట, మీరు చూపిన బాట మాకు ఆదర్శం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ....

మీ... కుటుంబసభ్యులు

డీసీఈబీ సెక్రటరీ రశీదు తప్పనిసరి

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు టీసీ (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్) పుస్తకం పొందాలంటే డీసీఈబీ సెక్రటరీ నుంచి రశీదు పొందాలని డీఈవో వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అన్ని యాజమాన్యాల హెచ్ఎంలు ఇక పై టీసీ పుస్తకం పొందేందుకు సెక్రటరీ జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్, చిత్తూరు ఖాతా నం.10859743706, (ఐఎఫ్ఎస్‌సీ ఎస్‌బీఐఎన్0000825) పేరుతో రూ.286 చెల్లించాలన్నారు. అనంతరం రశీదు పొంది డీఈవో కార్యాలయంలో టీసీ పుస్తకం పొందాలని సూచించారు.

ప్రథమ వర్ధంతి



ప్రేమ అనుబంధాలతో మా అందరికి ఆప్యాయతలు, అనురాగాలు పంచి మా అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మీరు మా అందరి మనస్సుల యందు కొలువుదీరిన మీరు మా నుండి భౌతికంగా దూరమై నేటికి సంవత్సరం గడిచినను మిమ్ములను ఎప్పటికి మరువలేము. స్వర్గలోకానికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

జననం : 15-05-1954
మరణం : 26-07-2024

కీ॥శే॥ C. సుబ్రమణ్యం రెడ్డి గారు
Scientist-D, Joint Director(Retd), Central Silk Board(RSRS) TIRUPATHI

భార్య : C. అనసూయ

కుమార్తెలు : గీత రెడ్డి, సునిత రెడ్డి, డా॥ దీప రెడ్డి
అల్లుళ్లు : M. భరత్‌కుమార్ రెడ్డి, M. సంతోష్ రెడ్డి, డా॥ R. రాఘవేంద్ర రెడ్డి

మనవళ్లు, మనవరాళ్లు : M. ..., M. ..., M. ..., R. ..., M. ...

పాలకులు అలా..రక్షకులు ఇలా?

చిత్తూరులో రెడ్‌బుక్ రాజ్యాంగం

- ఆరుగురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై హత్యాయత్నం సెక్షన్లు
- ఆఫై కేసులు, అరెస్టులు
- ఇళ్లు ధ్వంసం చేసిన కూటమి కార్యకర్తలపై బెయిలబుల్ సెక్షన్లు
- పోలీసుల ఏకపక్ష తీరుపై మండిపడుతున్న నేతలు



చిత్తూరు పోలీస్ స్టేషన్ వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులను పరామర్శించేందుకు వెళ్తున్న విజయానందరెడ్డి



బాధితులను పరామర్శిస్తున్న విజయానందరెడ్డి

చిత్తూరు అర్బన్: చిత్తూరులో మారోమారు కూటమి నేతల కనుసన్నల్లో ఖాకీలు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఇళ్లను ధ్వంసం చేసిన కూటమి పార్టీ నేతలపై సాధారణ బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేసిన పోలీసులు.. కూటమి పార్టీ కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదుపై మాత్రం తీవ్రంగా స్పందించారు. ఏకంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై హత్యాయత్నం సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. శుక్రవారం చిత్తూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. మునిసిపల్ కో–ఆప్షన్ సభ్యుడు అనూ (అబ్దుల్ షుకుర్), అల్తాఫ్, రఘు, సతీష్, సురేష్, అరుణ్‌పై హత్యాయత్నం, ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ ఆరుగురిలో అనూ మినహా మిగిలినవారు రోజువారీ కూలీలు.

అసలేం జరిగిందంటే?

చిత్తూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల మధ్య నిర్వహించిన పార్టీ శ్రేణులు గురువారం పలుచోట్ల అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు. నగరంలోని గంగా కాలనీ వద్ద పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేస్తుండగా స్థానిక కూటమి పార్టీ నేతలు అడ్డుకున్నారు. ఇరువురి రు మధ్య వాగ్వాదం పెరిగి ఘర్షణకు దారితీసింది. కొద్దిసేపటి తరువాత టీడీపీకి చెందిన వార్డు ఇన్‌చార్జ్ పచ్చయప్ప, సెంథిల్, మణిగండ, కుమార్, సతీష్, రాజా తదితరులు అక్కడే ఉన్న వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఇళ్లల్లోకి చొరబడి ఇంటిని పూర్తిగా ధ్వంసం చేశారు. అడ్డొచ్చిన మహిళలు, పిల్లలపై కూడా దాడికి పాల్పడ్డారు. అటు నుంచి గంగనపల్లెలో ఉన్న అను ఇంటి వద్దకు వెళ్లి రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై ఇరుపక్షాల నుంచి పోలీసులకు ఫిర్యాదులు వెళ్లాయి. అయితే ఏకపక్షంగా కూటమి నేతలు చెప్పారనే ఒకే ఒక్క కారణంతో వైఎస్సార్‌సీపీకి చెందిన ఆరుగురిపై హత్యాయత్నం సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు.

వడ్డీతో సహా చెల్లిస్తాం!

చిత్తూరులో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, డీఎస్పీ నుంచి సీఐల వరకు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించి ఇలా అక్రమ కేసులు బనాయిస్తున్నారని విజయానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఉన్న పార్టీ శ్రేణులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వైఎస్.జగన్ ప్రభుత్వం వచ్చాక.. దీనికి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని, ఏ ఒక్కరి రుణం ఉంచుకోమని ఆయన స్పష్టం చేశారు.

శుభస్వీకరణ



అనురాగానికి చిరునామా మీ హృదయం, మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం, ప్రేమానురాగాలతో మా హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది విశ్రమించిన మా ఇంటి దైవం

శ్రీ పి.కృష్ణారెడ్డి గారు

తేది.16-07-2025 (బుధవారం) స్వర్గస్తులైనారు.

శుభస్వీకరణ తేది.27-07-2025 (ఆదివారం) ఉదయం 10 గంటలకు జొన్నగురకల, తవణంపల్లి మండలం నందు జరుగునని తెలియచేయుచున్నాము.

అశ్రునయనాలతో...

భార్య: పి.ఆర్.కల్పన

కూతుర్లు - అల్లుళ్ళు:
పి.హరిత - టి.జి.మల్లికార్జున రెడ్డి
పి.భారతి - టి.ఓబుల రెడ్డి

మనుమరాండ్రు: ఆధ్య, ఐరా, త్రిషిక, భవిష్య

అన్నయ్య - వదిన: పి.సుబ్బారెడ్డి - పి.శాంతమ్మ

మామగారు: పి.రఘునాధరెడ్డి

మరియు కుటుంబసభ్యులు

శ్రీ పి.కృష్ణారెడ్డి గారు
Retd.MEO
మరణం : 16-07-2025

సమయానుభావం వల్ల అందరికీ తెలియజేయలేకపోయాము. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి రావలసినదిగా కోరుచున్నాము.

పొలాల్లోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

బంగారుపాళెం: మండలంలోని ఊటువంక సమీపంలో శుక్రవారం ఓ స్కూల్ బస్సు పొలాల్లోకి దూసుకుపోయింది. ఈ ఘనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. వివరాలు.. పిల్లలను స్కూల్‌కు తీసుకెళ్లేందుకు మండలంలోని శేషాపురం గ్రామంలోని ఓ ప్రైవేట్ స్కూల్ బస్ రాగిమానుపెంట గ్రామానికి వెళ్తోంది. బంగారుపాళెం- రాగిమాను పెంట రహదారి జంబుగుంత వద్ద అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఏమీ కాలేదు.

ముప్పుతిప్పలు పెట్టిన చిన్నారి పెళ్లి కూతురు!

కాణిపాకం: ఓ మహిళా పోలీసును చిన్నారి పెళ్లి కూతురు ముప్పుతిప్పలు పెట్టించిన ఘటన చిత్తూరు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చర్చనీయాంశంగా మారింది. వివరాలు.. కార్వేటినగరం మండలానికి చెందిన బాలిక (16)కు తల్లిదండ్రులు లేరు. తిరుపతి జిల్లాలోని సంరక్షణ కేంద్రంలో ఉంటోంది. అప్పుడప్పుడూ చిత్తూరు మండలం బీఎన్‌ఆర్‌పేటలో ఉన్న అక్క దగ్గరకు వచ్చి వెళుతుంటోంది. ఈ క్రమంలో బీఎస్‌ఆర్‌పేట సర్కిల్‌లో షాపు నిర్వహిస్తున్న యాదమరి మండలానికి చెందిన 23 ఏళ్ల యువకుడితో పరిచయం ఏర్పడింది. కొద్ది రోజుల క్రితం వారు పెళ్లి చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంరక్షణ కేంద్ర సిబ్బంది బీఎస్‌ఆర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన అధికారులు, పోలీసులు ఆ మైనర్ బాలికను జిల్లా ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. మెడికల్ రిపోర్ట్, ఇతరాత్ర అవసరాల నిమిత్తం మహిళా పోలీసు వంగి సంతకం పెట్టే లోపు.. బాలిక మాయమైంది. దీంతో ఆ మహిళా పోలీసు తెగ టెన్షన్ పడిపోయింది. బస్టాండు మొత్తం గాలించారు. చివరకు బెంగళూరులో ఆ బాలికను గుర్తించి.. మళ్లీ ఆస్పత్రికి తీసుకొచ్చారు.

సన్నిహితులకు రక్ష.. చిరుద్యోగులకు శిక్ష

- వైకుంఠ ద్వార దర్శన భక్తుల తొక్కిసలాట ఘటన విచారణపై ఎన్నో అనుమానాలు
- సంబంధం లేని ఉద్యోగులపై వేటు
- ఉన్నతాధికారులు, పాలక మండలికి బాధ్యత లేదా?
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు, స్థానికులు


తొక్కిసలాటలో కింద పడిపోతున్న భక్తులు (ఫైల్)


గాయపడిన భక్తురాలికి ప్రథమ చికిత్స చేస్తున్న సిబ్బంది(ఫైల్)

సాక్షి టాస్క్‌ఫోర్స్ : వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా జనవరి 8న తిరుపతిలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనలో ఇద్దరు అధికారులను బాధ్యులను చేస్తూ వారిని బలిపశువులను చేసి చేతులు దులుపుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్ల విషయంలో కీలకంగా వ్యవహరించాల్సిన ఉన్నతాధికారులపై ఎటువంటి చర్యలు లేకుండా కూటమి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఘటన జరిగిన అనంతరం తిరుపతికి వచ్చిన సీఎం చంద్రబాబు చెప్పినట్టే నేడు చర్యలు తీసుకోవడంపై శ్రీవారి భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సన్నిహితులను కాపాడే కుట్రలో భాగంగా చిరుద్యోగులను బలిపశువులను చేశారంటూ మండిపడుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సైతం అనుమానాలు వ్యక్తం చేశారు. సీబీఐ చేత విచారణ చేయిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన డిమాండ్ చేశారు. వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా ఈ ఏడాది జనవరి 8న తిరుపతి పద్మావతి పార్కువద్ద నున్న రామానాయుడు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన టోకెన్ల పంపిణీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఆరుగురు భక్తులు మరణించగా.. 40 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై నాడు ఎస్పీ, జేఈఓని బదిలీ చేశారు. మరో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశారు. ఆ ఆ ఘటనపై విచారణ చేపట్టింది. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణ మూర్తితో న్యాయ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా 54 మంది ప్రత్యక్ష సాక్షులు, మృతుల కుటుంబీకులు, గాయపడ్డ వారు, వారి బంధువులు, పోలీసు, విజిలెన్స్, టీటీడీ ఉద్యోగులను కమిషన్ విచారించినట్లు తెలిపారు. తొక్కిసలాటకు ఇద్దరు అధికారులదే ప్రధాన బాధ్యత అని కమిషన్ అభిప్రాయపడినట్లు వెల్లడించారు. అందులో భాగంగా డీఎస్పీ వి. రమణకుమార్, శ్రీవేంకటేశ్వర గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిని బాధ్యులను చేస్తూ నివేదిక ఇచ్చినట్లు తెలిసింది.

ఉన్నతాధికారులపై చర్యలేవీ?

అంత పెద్ద ఘటన జరిగితే.. వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లలో కీలక భూమిక పోషించే టీటీడీ ఈఓ, ఏవీఎస్ఓ, పాలకమండలి సభ్యుల్లో ఏ ఒక్కరిని బాధ్యులను చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రెండు పర్యాయాలు వైకుంఠ ద్వార దర్శనానికి పదిరోజులు పెంచి భక్తులందరికీ అవకాశం కల్పించినా ఏ ఒక్క చిన్న పొరబాటు జరగకపోయినా.. పది రోజులు దర్శనం పెట్టిందే తప్పు అన్నట్టు కూటమి పెద్దలు ఆరోపణలు చేయడంపై భక్తులు మండిపడుతున్నారు. తొక్కిసలాట వెనుక ఎన్నో అనుమానాలు ఉన్నా.. నివేదికలో ఏముందనే విషయం కూడా బహిర్గతం చేయకపోవడంపైనా ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం తూతూ మంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకోవటంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సైతం అవే అనుమానాలను వ్యక్తం చేయడం గమనార్హం.

సన్నిహితులను కాపాడేందుకేనా?

తొక్కిసలాట అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఘటనా ప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆ రోజే వీరిద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎందుకు సీబీఐ విచారణకు ఆదేశించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాడు సీఎం చంద్రబాబు ఏదైతే చెప్పారో.. అదే విషయాలు నివేదికలో పొందుపరిచినట్లు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. సన్నిహితులను కాపాడేందుకే ఇద్దరు అధికారులను బలిపశువులను చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే తూతూ మంత్రంగా విచారణ జరిపినట్లు వెల్లడించారు. అప్పట్లో భక్తులు చెప్పిన బాధలు, సమస్యలను పరిగణలోకి తీసుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీవేంకటేశ్వర గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి వైఎస్సార్‌సీపీకి అనుకూలురని ప్రచారం చేసి.. తొక్కిసలాటకు సంబంధమే లేని వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా అతడిని బలిపశువును చేశారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సీడీ సెల్ ఏర్పాటు


మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సీడీ సెల్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో ఆయన వరుస సమావేశాలు నిర్వహించారు. వైద్యశాఖ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సీడీ సెల్ ఏర్పాటుకు కార్యాచరణ వేగవంతం చేయాలన్నారు. వయస్సు, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా జనాభాలోని అన్ని వర్గాల్లో అనారోగ్యమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడంతో వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఏఎన్‌ఎం, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఇతర వైద్య సిబ్బందికి ఎన్‌సీడీ పై అవగాహన కల్పించాలని చెప్పారు. సీఎంసీ ఆధ్వర్యంలో హెచ్‌డబ్ల్యూసీ, పీహెచ్‌సీల్లో టెలీ కన్సల్టెన్సీ విషయంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీఎంఅండ్‌హెచ్‌వో సుధారాణి, డీసీహెచ్‌ఎస్ పద్మాంజలి, సీఎంసీ ఆస్పత్రి ప్రతినిధి డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

పకడ్బందీగా బంగారు కుటుంబాల సర్వే

జిల్లాలో బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించేందుకు చేపడుతున్న సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పలు శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. పీ-4 గ్రామ సభ వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లాలో ప్రతి సచివాలయంలో పది మంది మార్గదర్శకులను ఎంపిక చేసే ప్రక్రియ ఈ నెల 26 నుంచి చేపట్టాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 65,451 కుటుంబాలను గుర్తించగా 6,515 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు.

మహిళలకు రాయితీ డ్రోన్లు


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి

చిత్తూరు కలెక్టరేట్ : రాయితీతో వ్యవసాయానికి వినియోగించే డ్రోన్‌లను చదువుకుని సాంకేతికత ఉన్న మహిళలకు అందిస్తామని డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి తెలిపారు. జిల్లాలో అలాంటి మహిళలను గుర్తించాలని ఏపీఎం సీసీలను ఆదేశించారు. డ్వాక్రా మహిళలు కొత్త తరహా జీవనోపాధులపై దృష్టి వహించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళల జీవనోపాధులు మెరుగుపడాలన్నారు. గ్రామాల్లో మెరుగైన జీవనోపాధులను గుర్తించాలన్నారు. కొత్త తరహా వ్యాపారాలపై సంఘ సభ్యులు మక్కువ పెడితే వారి ఆర్థిక స్థితిగతులు పెరుగుతాయన్నారు. ప్రత్యేక వార్షిక ప్రణాళికతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వెలుగు 2.0 తో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు 45 మంది లబ్ధిదారులకు నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్‌తో రూ.50 వేలు విలువ చేసే ఎగ్ కార్టులను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో డీపీఎంలు రవికుమార్, సునీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

WALK IN INTERVIEW
VIJAYAVAHINI CHARITABLE FOUNDATION
(Supported by TATA TRUSTS)
వారు Field Executive / Programme Associate Positions
కొరకు దరఖాస్తులు కోరడమైనది. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారు తేది. 01-08-2025 న ఈ క్రింది చిరునామాకి రావలసినదిగా కోరడమైనది.
Designation: Field Executive / Program Associate ; No. of Positions: 5
Locations: Chandragiri, Gudur, Kota, Sullurpeta, Renigunta
Salary: 20 to 30 K (Based on Experience) ;
Application Criteria: Min. 3 Year's experience in Social Sector / Health Sector Graduate/ Post Graduate in Nutrition/Public Health / MSW/ Sociology/ Anthropology/ Bsc/Msc in Food Science/ Home Science/ Nursing.
For more information, please contact: 9581387275
Please Send your CV to careers@vijayavahini.org (or) what's app to above number (Prior registration is mandatory for attending interview)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, చిత్తూరు
ఆర్.సి.నెం.T89/E5/KGBVs/SS/2024 షార్ట్ టెండర్ ప్రకటన తేది.25.07.2025
2025-26వ సం.నకు చిత్తూరు జిల్లా యందలి నిర్దేశించిన కస్తూరిబా బాలికల వసతి గృహములకు మరియు ఆదర్శ పాఠశాలలకు అనుబంధమైన బాలికల వసతి గృహములకు సరుకులు, పండ్లు, కూరగాయలు, పాలు మరియు కోడిగుడ్లు సరఫరా చేయుటకుగాను అర్హత కలిగిన సప్లయర్స్ నుండి విడివిడిగా సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది.
1) టెండరు షెడ్యూలు ధర రూ.5000/- (రూపాయలు ఐదు వేలు) డి.డి.రూపంలో District Collector & Chairman, Samagra Shiksha, Chittoor వారి పేరుతో తీసి O/o DPC, Samagra Shiksha, Near MSR Circle, DEO Office Compound, Chittoor నుండి దరఖాస్తు టెండరు ఫారమును పొందవచ్చును. 2) టెండరు ఫారమును 28.07.2025 నుండి 01.08.2025వ తేది వరకు కార్యాలయము పని రోజులలో ఉ.10.30 గం.ల నుండి సా.05.00 గం.ల లోగా అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, చిత్తూరు వారి కార్యాలయం నందు పొందవచ్చును. 3) పూర్తి చేసిన సీల్డ్ టెండరులు అదే కార్యాలయం నందు ఉంచబడిన పెట్టెలో 01.08.2025వ తేది సా.03.00 గం.లలోగా వేయవలెను. 4) సరఫరా చేయవలసిన ఆహార పదార్థముల వివరములు, ధరావత్తు వివరములు, షరతులు మొదలగు పూర్తి వివరములు టెండరు ఫారములో పేర్కొనడమైనది. ఆహార పదార్థములు సరఫరా చేయు నిర్దేశించిన కస్తూరిబా బాలికల వసతి గృహముల వివరాలు, ఆదర్శ పాఠశాలలకు అనుబంధమైన బాలికల వసతి గృహముల వివరాలు మరియు ఇతర వివరముల కొరకు అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, చిత్తూరు వారి కార్యాలయం నందు పనివేళలలో సంప్రదించవలెను.
సం/- అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, చిత్తూరు.

ఎంపీ మిథున్ విడుదల కావాలని ప్రార్థన


బంగారుపాళెంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

బంగారుపాళెం: అక్రమ మద్యం కేసు నుంచి ఎంపీ మిథున్‌రెడ్డి నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ స్థానిక ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం బంగారుపాళెం ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. కో–ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబంపై రాజకీయ కుట్రతో తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. సంక్షేమ పథకాలను గాలికి వదలి వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి కక్షసాధింపు చర్యలు చేపట్టడం తగదన్నారు. మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షాకీర్, ముస్లిం నాయకులు అహ్మద్‌బాషా, రియాజ్, చందులాల్ పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం
నీలం సంజీవరెడ్డి


గ్రంథాలను ఆవిష్కరిస్తున్న అతిథులు, అధికారులు

తిరుపతి సిటీ : నైతికత, విలువలతో కూడిన నాయకత్వం, నిజాయతీ, ప్రజాసేవ నీలం సంజీవరెడ్డి సొంతమని ఆయన నేటి యువతకు ఆదర్శమని ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి కొనియాడారు. ఎస్వీయూ రాజనీతి, పాలనా శాస్త్ర విభాగం సహకారంతో అగ్రశ్రీ సంస్థ ఆధ్వర్యంలో వర్సిటీ సెనేట్ హాల్‌లో శుక్రవారం నీలం సంజీవరెడ్డి 3వ స్మారక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రిగా వ్యవసాయ ఆవశ్యకతను తెలుసుకుని గ్రామీణ, వ్యవసాయ పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు.ఎస్వీయూ వీసీ అప్పారావు మాట్లాడుతూ.. డాక్టర్ నీలం సంజీవరెడ్డి దూరదృష్టితో స్థాపించిన ఎస్వీయూ వేల మంది విద్యావేత్తలను, ప్రజా నాయకులను తయారు చేసిందన్నారు. అనంతరం రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ యతిరాజులు మాట్లాడుతూ.. డాక్టర్ నీలం సంజీవరెడ్డి పేరిట రాష్ట్ర పురస్కారాలను ఏర్పాటు చేసి ఏటా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అగ్రశ్రీ సంస్థకు ఆర్థికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహరించాలని సూచించారు. అనంతరం నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కారాలను అందజేశారు. విశిష్టరత్న పురస్కారాన్ని ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డికి, న్యాయ శిరోమణిని మాజీ న్యాయమూర్తి జస్టిస్ శేషసైనారెడ్డికి, విద్యాశిరోమణిని గీతం వర్సిటీ మాజీ వీసీ దయానంద్‌కు, వైద్య శిరోమణి పురస్కారాన్ని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పూర్ణచంద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కార గ్రహీతల గౌరవార్థం అగ్రశ్రీ సంస్థ ప్రచురించిన విశేష సంచికను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు అగ్రశ్రీ సంస్థ సంచాలకులు డాక్టర్ డి సుందరరామ్, ఉపాధ్యక్షుడు సాయి కుమార్, ప్రొఫెసర్ మురళీధర్, మల్లీశ్వరరావు, పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry 9381287629

Real Estate

FLATS FOR SALE
■తిరుపతి, అలిపిరి ధనలక్ష్మి నగర్‌లో కలశం బిల్డింగ్ దగ్గర Sai Udayagiri అపార్ట్‌మెంట్‌లో 1998 Sqft East Facing 3BHK Flats అమ్మబడును.Ready to Occupy. 9493859332.

RENT
■ 25x105' Ground Floor Shop (Commercial Space) for Rent in G.Car Street Near Railway Station Tirupati, Suitale for Banks, Mobile Show Rooms, Hotels, Clinics and Medical Shops Etc. Contact Cell: 98666 46600, 832800 8349.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై
G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

PERSONAL CARE

CHANGE OF NAME
■ I, TATIMAKULA RAJANI (Old Name), W/o TATIMAKULA MALLIKARJUNA REDDY. D.No: 5-69-27,11th Cross,Srikrishna Nagar, M.R.Palli,Tirupati Urban Mandal, Tirupati Dist-517501, AP. I changed my name to THATIMAKULA RAJANI, W/o THATIMAKULA MALLIKARJUNA REDDY. I will be known as THATIMAKULA RAJANI

■I,THATIMAKALA MALLIKARJUNA REDDY (Old Name), S/o THATIMAKALA ESWARA REDDY. D.No:5-69-27,11th cross,Srikrishna nagar, M.R. Palli, Tirupati urban Mandal, Tirupati Dist-517501, AP. I changed my name to THATMAKULA MALLIKARJUNA REDDY, S/o THATIMAKULA ESWARA REDDY. I will be known as THATIMAKULA MALLIKARJUNA REDDY

Wanted

■తిరుపతి, చిత్తూరులో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 12000/-, శ్రీ రాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్. సంప్ర॥ 8008202789, 7032558533.

■కపిల్ చిట్స్ పలమనేరు బ్రాంచి యందు బిజినెస్ ఎగ్జిక్యూటివ్ / కలెక్షన్ ఇన్చార్జి గా పనిచేయుటకు 10th, ఆపైన చదివిన, వయస్సు :19-30 సంవత్సరాలు కలిగిన అభ్యర్థులు కావలెను. జీతం:18,000/-, సంవత్సరానికి 3,000/- ఇంక్రిమెంట్+ఇన్సెంటివ్+బోనస్. ✆ 8466999798, 9948312025

■WANTED sales executives, service supervisors, Sri Durga Motors, autonagar, Tirupati. Cell : 9059927027, 9700663181

■WANTED Hindi teacher, Incharge Salary 30000 to 40000 per month. Food and accommodation are provided Contact: 9502485242, 7396879051

■స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం (VJA) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు 10th ఆపై చదివి, Age: 20-30 కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో+వ+జీ: 18-20 వేలు. ఏజెంట్ల కమీషన్. 5000 ✆ 9959021122, 9959031122

■Earn Extra Income Part / Full Time Looking for Young & Dynamic People, Contact ✆ 81062 82856

■ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 8977639662, 8977639663

■అనురాగ్ మానవ సేవా సంస్థ, వృద్ధుల ఆశ్రమం, బోలిచౌకి, హైదరాబాద్ 500008, Ph : 9391008292 లో చేరుటకు వృద్ధులు మరియు పనిచేయుటకు నర్సులు, ఆయాలు, స్త్రీలు కావలెను.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టీడీపీ అల్లరిమూకలు దాడులు చేయడం తగదు
కేక్ కట్ చేస్తే తప్పేంటి?

- వారికి అండగా పోలీసులు నిలవడమేంటి?
- గర్భిణిని కొట్టడం, ఇళ్లు ధ్వంసం చేయడం కనిపించలేదా?
- స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లోనే దాడులు
- ధ్వజమెత్తిన విజయానందరెడ్డి
- బాధితులకు ఆర్థిక సాయం


బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న విజయానందరెడ్డి


మాట్లాడుతున్న విజయానందరెడ్డి, చంద్రశేఖర్

చిత్తూరు కార్పొరేషన్: అభిమానంతో తన పుట్టినరోజు నాడు అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్ చేస్తే తప్పేమిటని వైఎస్సార్ సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం గంగనపల్లె, గంగకాలనీల్లో తన బర్త్‌డే వేడుకలు జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు దాడి చేయడం బాధాకరమన్నారు. గంగకాలనీకి చెందిన అరుణ్, రాజేష్ కేక్‌కట్ చేస్తే అది గిట్టని టీడీపీ డివిజన్ ఇన్‌చార్జ్ పచ్చయప్ప అల్లరిమూకలను రెచ్చగొట్టారని తెలిపారు. టీడీపీ నాయకులకు అండగా పోలీసు వ్యవస్థ ఉందని ఆరోపించారు. టుటౌన్ సీఐ నెట్టి కంఠయ్య సహకారంతో గుండాలు ఇళ్లల్లోకి చొరబడి దౌర్జన్యం చేసి వస్తువులను ధ్వంసం చేశారని ఆరోపించారు. సీఐ ప్రవర్తన మార్చుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కో–ఆప్షన్ సభ్యుడు అను నివాసం వద్ద పదుల సంఖ్యలో అల్లరిమూకలు చేరుకుని సీసీ కెమెరాలను ధ్వంసం చేశారన్నారు. అద్దాలు పగులగొట్టారని తెలిపారు. అలాగే గంగకాలనీలో 9వ తరగతి చదువుతున్న అరుణ్ సోదరి స్వాతిని జుట్టుపట్టుకుని కొట్టారని, గర్భవతి అయిన రాజేష్ భార్య గోమతిని కొట్టారని తెలిపారు. ఆమె స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రిలో చేర్పించినట్లు పేర్కొన్నారు. రాజేష్ తల్లి రాజేశ్వరి టీడీపీ కార్యకర్తల కాళ్లు పట్టుకొని బతిమాలాడినా జాలిచూపకుండా దౌర్జన్యం చేశారన్నారు. ఈ విధ్వంసానికి కారణం చిత్తూరు ఎమ్మెల్యే అని విమర్శించారు. ఆయన అనుచరుడి ఆదేశాల మేరకు పోలీసుల సహకారంతో గొడవ చేశారన్నారు. పథకం ప్రకారం విద్యుత్ సరఫరా ఆపివేయించి దాడులు చేశారని తెలిపారు.

మీరు సంబరాలు చేసుకోలేదా?

టీడీపీ నాయకుల పుట్టినరోజు వేడుకల పేరిట సంబరాలు చేసుకోలేదా..? అని డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ ప్రశ్నించారు. గంగకాలనీలో అలజడి సృష్టించారన్నారు. పార్టీ, విజయానందరెడ్డి పై అభిమానంతో కేక్‌కట్ చేస్తే టీడీపీ నాయకులకు వచ్చిన సమస్య ఏమిటని ప్రశ్నించారు.

బాధితులకు సాయం

బాధితుల నివాసాలకు విజయానందరెడ్డి వెళ్లి పరామర్శించారు. ఘటనలో ధ్వంసమైన వస్తువులను చూసి వారితో మాట్లాడారు. ఒకొక్కరికీ రూ.50 వేలు చొప్పున మొత్తం లక్ష సాయం చేశారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు కేపీ శ్రీధర్, చుడా మాజీ చైర్మన్ పురుషోత్తంరెడ్డి, గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడు ప్రకాష్, మొదలియార్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానజగదీష్, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిణిరెడ్డి, నాయకులు శివారెడ్డి, హరిషారెడ్డి, మురళీరెడ్డి, మధురెడ్డి, రాజేష్‌రెడ్డి, చామంతి, జగ్గా, అప్పాజీ, శేఖర్ పాల్గొన్నారు.


ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న విజయానందరెడ్డి

వారందరూ చీడ పురుగులే?

- కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే పీఏపై ఫిర్యాదు
- మండిపడ్డ జీడీనెల్లూరు ఎమ్మెల్యే థామస్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే థామస్

సాక్షి టాస్క్‌ఫోర్సు: తన పీఏ చంద్రశేఖర్‌పై కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన వారందరూ చీడపురుగులేనని జీడీనెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. 30 ఏళ్లుగా టీడీపీ గెలవని నియోజకవర్గంలో తాను గెలిచానని చెప్పారు. కొంతమంది పార్టీలో చీడపురుగులుగా చేరి తనపైన, తన పీఏపైన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. 'నా చేయి ఎక్కడ తాకినా బంగారమే.. నాకు కోట్ల రూపాయల సంపాదన ఉంది.. ఈ కొద్ది కాలంలో నా లెటర్ ప్యాడ్లు కూడా కొన్ని కనిపించ లేదు. ఫొటో షాప్‌లో కొందరు కలర్ జిరాక్స్ చెసి వాడుకున్నట్లు సమాచారం ఉంది. వాటన్నిటినీ కట్టడి చేస్తున్నా. ఈ క్రమంలో కొందరు పార్టీ పేరు చెప్పుకుని నా వెనుక చీడపురుగుల్లా చేరి పార్టీకి, నాకు వెన్నుపోటు పొడవాలని చూస్తున్నారు. అలాంటి వారిని గుర్తించి పక్కన పెటినందుకే ఇలా ఫిర్యాదు చేస్తున్నారు' అని మండిపడ్డారు. తన పీఏ ఎలాంటి తప్పులు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే వద్ద పనిచేస్తే ఇప్పుడు తన వద్ద పనిచేయకూడదా..? అని ప్రశ్నించారు.

ఐసీడీఎస్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాలకు దరఖాస్తులు

తిరుపతి అర్బన్ : ఐసీడీఎస్ పరిధిలో పార్ట్ టైమ్ ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పీడీ వసంత బాయి శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా జిల్లాలోని శ్రీకాళహస్తి, కోటలోని చిల్డ్రన్ హోమ్స్‌లో కుక్, నైట్ వాచ్‌మెన్, హౌస్ కీపర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్, పీటీ ఇన్‌స్ట్రక్టర్ యోగా పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పోస్టు ద్వారా లేదా కలెక్టరేట్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. విద్యార్హత వివరాలు ఐసీడీఎస్ వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. వయస్సు 30 నుంచి 45 లోపు వారు అర్హులుగా పేర్కొన్నారు. దరఖాస్తుకు ఓసీలు రూ.250, ఎస్సీ, ఎస్టీ, బీసీలు రూ.200 డీడీ లేదా బ్యాంక్ చెక్కు రూపంలో ఇవ్వాలని తెలియజేశారు.

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. క్యూకాంప్లెక్స్‌లోని 25 కంపార్ట్‌మెంట్లు నిండాయి. గురువారం అర్ధరాత్రి వరకు 68,838 మంది స్వామిని దర్శించుకున్నారు. 22,212 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.49 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని వారికి 18 గంటలు పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది. ఇదిలా ఉండగా సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలైన్లోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. ముందుగా వెళ్లిన వారిని లోనికి అనుమతించేది లేదని స్పష్టం చేసింది.